## పార్టీ బలోపేతానికి ఇప్పటినుంచే కృషి చేయాలి

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు ఇప్పటినుంచి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం ఉగాదిని పురష్కరించుకొని టెక్కలి నియోజకవర్గ తెలుగుయువత ఆర్గనైజేషన్ కార్యదర్శి కోట సంతోష్‌కుమార్ (సంతు) నిమ్మాడ తన క్యాంపు కార్యాలయంలో అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ఇప్పటి నుంచే నియోజకవర్గ యువతను అవగాహన కల్పించాలని సంతోష్‌కుమార్‌కు వివరించారు. అలాగే ఎత్తురాళ్ళపాడు గ్రామస్థులు పలు సమస్యలను అచ్చెన్నాయుడుకు వివరించగా మరో సంవత్సరం ఓపిక పడితే వచ్చేది మన ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలన్ని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కందిరీగల దాడిలో ఉపాధిహామీ కూలీలకు గాయాలు

**ఎంపీడీవో ఫణీంద్రకుమార్ బాధితులను పరామర్శ**

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలోగల యలమంచిలి గ్రామంలోని మహత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా పెద్దహూను చెరువులో గురువారం ఉపాధిహామీ పనులు చేస్తున్న వేతన దారులపై కందిరీగలు దాడిచేసి గాయపరిచాయి. వేతన దారులు చెరువు గట్టుపై చెట్లును తొలగించే క్రమంలో ఆ చెట్లుకు ఉన్న కందిరీగలు పట్టు కదలడంతో చెట్లు తొలగిస్తున్న కూలీలతో పాటు పక్కనే పనులు చేస్తున్న వేతన దారులు అల్లబోయిన చెల్లయ్య, అల్లబోయిన లక్ష్మి, రోణంకి రమణ, కూన ఢిల్లేశ్వరరావు, కిల్లి నీలాచలం, హనుమంతు రాజారావు, కూన రేవతి, అల్లబోయిన నాగమణి, కవిటి లక్ష్మి, సనపల అచ్చెయ్య, సీపాన రామరావు, వేసవి దాలయ్య, కవిటి అప్పారావులతో పాటు మరి కొంతమందిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన వేతన దారులు అక్కడ నుంచి పరుగులు తీయడంతో వారికి ప్రమాధం తప్పింది. కందిరీగల దాడిలో గాయడిన వారికి స్థానిక 108 సహాయంతో కోటబొమ్మాళి సామాజిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి చికిత్స అందించటంలో పెను ప్రమాధం తప్పిందని వేతన దారులు అంటున్నారు. వీరిని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫనేంద్రకుమార్ పరామర్శించి కందిరీగల దాడికి గల కారణాలు, వైద్యం అందే విధానం అడిగి తెలుసుకొని గాయపడిన వారికి పరామర్శించారు.

## జ్యోతి ఫ్రెడరిక్‌కు 'వాగ్దేవి సమారాధనం' ఘన సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట : శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉగాది వేడుకల్లో భాగంగా విజయనగరానికి చెందిన వాగ్దేవి సమారాధనం సంస్థ బుధవారం రిటైర్డ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎం.ఆర్.జ్యోతిఫ్రెడరిక్‌ను ఘనంగా సన్మానం చేశారు. విజయనగరం పట్టణంలో గురజాడ గ్రంధాలయం మేడపైన జరిగిన ఈ కార్యక్రమంలో వాగ్దేవి సమారాధనం అధ్యక్షులు, స్వప్నహైందవి మాట్లాడుతూ సేవారంగంలో ఎనలేని సేవలందచేసిన జ్యోతిఫ్రెడరిక్‌కు విద్యా భారతి అనే బిరుదుతో సత్కరించి, ఘనంగా శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు, జి.వై.నాయుడు, కోశాధికారి, దేవరాజు గోపాలకృష్ణ, గౌరవ సలహాదారు, ముళ్ళపూడి సుభద్రాదేవి, జిల్లా గ్రంధాలయ సంస్థ, కార్యదర్శి, ఎస్.లలిత తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ఉన్నత చదువులకు పునాది

**ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు**

విశాలాంధ్ర-అరసవల్లి: భవిష్యత్తులో ఉన్నత చదువులకు 10వ తరగతితోనే పునాది పడుతుందని ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. శ్రీకాకుళం నగరం తో పాటు ఎచ్చెర్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 1200 మంది విద్యార్థులకు గురువారం పరీక్ష సామాగ్రిని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిరిని జయించి పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయించి పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విద్యకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తోందని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా ప్రణాళికా బద్దంగా చదివి పరీక్షలు రాయడం ద్వారా అత్యధిక మార్కులు సాధించవచ్చునని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అట్టా, పెన్ను, పెన్సిల్ తదితర పరీక్ష సామాగ్రి అనే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతోపాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా మారిన మీడియా మనుగడ

విశాలాంధ్ర -శ్రీకాకుళం: దేశవ్యాప్తంగా మీడియా మనుగడ ప్రమాదకరమైన పరిస్థితులలో పడిందని ఐజేయూ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా మీడియా సంస్థలపై, మీడియా ప్రతినిధులపై దాడులు జరుగుతున్నట్లు, మన దేశంలో మీడియా స్వేచ్ఛ స్థాయి బాగా దిగజారిపోయినట్లు ప్రపంచ సర్వే సంస్థ ప్రకటించిందని ధర్మారావు చెప్పారు. చండీఘడ్ లో ఇటీవల జరిగిన ఐజేయూ కార్యవర్గ సమావేశం పిలుపు మేరకు గురువారం 'సేవ్ జర్నలిజం డే 'గా,నిరసన కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రెస్ కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల వృత్తి, జీవన భద్రతకు సమగ్ర చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా, వెబ్, ఆన్ లైన్ మీడియా అణచివేతకు ఐ.టి చట్టాన్ని, ఐపిసి సెక్షన్లను దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపించారు. శ్రీకాకుళం నగర పాలక సంస్థ ఎదుట ముందుగా, గాంధీ విగ్రహానికి ధర్మారావు పూలమాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు చింతాడ అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఈశ్వరరావు, కూన పాపారావు, సీనియర్ నాయకుడు సనపల నర్సింహులు, చింతా డ కృష్ణారావు, స్వామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంవి మల్లేశ్వరరావు, జిల్లా నాయకులు జీవి నాగభూషణ్, నవచైతన్య, చౌదరి సత్యనారాయణ, దుర్గమహంతి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నర్తు రామారావు నిబద్ధతే ఈ స్థాయికి తీసుకువెళ్ళింది

**మండల వైఎస్ఆర్సిపి నాయకులు**

విశాలాంధ్ర-కవిటి : పార్టీ పట్ల క్రమశిక్షణ, నిబద్ధతలు నర్తు రామారావు కు ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలిచేలా చేశాయని వైఎస్ఆర్సిపి మండల నాయకులు అభిప్రాయ పడ్డారు. ఈమేరకు గురువారం కపాసుకుద్ది గ్రామంలో శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన నర్తు రామారావు, మాజీ ఎంపీపీ నర్తు చామంతి దంపతులకు గ్రామస్తులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలొ సర్పంచ్ కాయ దమయంతి భీమసేన, తడక పార్వతి తడక జోగారావు,బెందాలం జయప్రకాశ్,మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పూడి లక్ష్మణరావు,మండల కో ఆప్షన్ సభ్యులుపాండవ చంద్రశేఖర్, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు పులకల శ్రీరాములు, బెందాళం రమణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంపై నైపుణ్యత అవసరం

**జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు**

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : విలువ ఆధారిత చేపల పెంపకం పై నైపుణ్యత, అవగాహన అవసరమని శ్రీకాకుళం జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ జే శ్రీనివాసరావు అన్నారు. సంతబొమ్మాళి మండలం వడ్డీతాండ్ర ఆర్ బి కే లో విలువ ఆధారిత చేపల పెంపకం పై ఉత్పత్తిపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సముద్ర తీర ప్రాంతాలతో పాటు, మంచినీటి చెరువులలో, విలువ ఆధారిత చేపల పెంపకం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యనారాయణ, టెక్కలి ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ధర్మారావు పాత్రో, ఫిషరీ అసిస్టెంట్లు నవీన్, దామోదర తో పాటు వివిధ స్థాయిల అధికారులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## గిరిజన దంపతులపై దాడి

విశాలాంధ్ర- మందస : మండలం కుల్లోగాం గిరిజన గ్రామానికి చెందిన సవర చంద్రమ్మ, సవర దాసరిది దంపతులపై కొంతమంది వ్యక్తులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చారు. భార్యభర్తలు హరిపురం ప్రభుత్వాసుపత్రిలో వైద్యసేవలు పొందుతున్నారు. స్వగ్రామంలో నివశిస్తున్న గృహ సముదాయం ప్రక్కన ఖాళీగా ఉన్న స్థలాన్ని ఆక్రమణ చేసేందుకు అక్రమణదారులు ప్రయత్నించారు. ఈ స్థలం ప్రభుత్వపరంగా సక్రమించిందని, తమ సొంత స్థలమని బాధితులు ఆక్రమణదారులను నిలదీశారు. దీంతో వారు దంపతులపై దాడి చేసి గాయపర్చారు. జరిగిన సంఘటనపై బాధితులు మందస పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు పనులు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో వంకులూరు నుంచి మెట్టూరు వెళ్లే మర్రిచెట్టు వరకు 3 లక్షల 85వేల రూపాయలతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ సర్పంచ్ లింగాల సంధ్య రామారావు గురువారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో మెట్టూరు పంచాయితీ పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. కార్యక్రమంలో జోగి అప్పారావు, ఎంపిటిసి కొండ సురేఖ, సచివాలయం కన్వీనరు సందుపల్లి మోహనరావు, ఆదిబలిజ సంఘం అధ్యక్షులు లండ శ్రీనివాస్, గుంటు వల్లభరావు, నేతాడ జగన్నాధం, రాజేశ్వరి, సి.ఎఫ్ సావిత్రిలు పాల్గొన్నారు.

## వేపాడను కలిసిన మండల టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-కవిటి : ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన వేపాడ చిరంజీవి రావును కవిటి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం లోని వేపాడ చిరంజీవి రావు నివాసం వద్ద కవిటి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు సంతోష్ పట్నాయక్,బాసుదేవ రౌలో, భీమా రౌలో, మణిచంద్ర ప్రకాష్, రఘుపాత్రుని శ్రీనివాసరావుతో పాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ను కలిసి అభినందించారు.

## మార్కెట్ ఆశీలపాట 28వ తేదికి వాయిదా

విశాలాంధ్ర-హిరమండలం: మండల కేంద్రమైన హిరమండలం మేజర్ పంచాయతీ నందు తేదీ 24-3-2023వ తేదీ శుక్రవారం జరగబోవు రోజువారి మార్కెట్, కాట్ స్టాండ్ బహిరంగ వేలం పాటలు పరిపాలన సౌలభ్యం దృష్ట్యా తేదీ.28-3-2023వ తేదీ మంగళ వారంకు వాయిదా వేయనున్నట్లు పంచాయతీ ఇన్‌చార్జ్ ఈఓ ఎ.నర్సింగరావు తెలిపారు. ఆసక్తిగల పాట దారులు మంగళవారం ఉదయం 10 గంటలకు 1.30 లక్షలు రూపాయలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొవచ్చని లేదా లక్ష రూపాయలకు సాల్వెన్ సర్టిఫికెట్ రూ.30వేలు నగదు చెల్లించి కూడా పాటలో పాల్గొవచ్చని తెలియజేశారు. 1-4-2023 నుండి 31-3-2024 వరకు అనగా ఒక సంత్సరం పాటను కైవసం చేసుకున్నవారు ఆశీలు వసూలు చేసుకోవచ్చని ఈసందర్భంగా తెలియజేశారు.

## టమాట పంటను ఎంపీపీ పరిశీలన

విశాలాంధ్ర-సోంపేట : మండలం జింకిభద్ర గ్రామ పంచాయతీ పరిధిలో విస్తారంగా పండించే టమాట పంటను సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అకాల వర్షాల కారణంగా కలిగే నష్టాలు మరియు చేతికి అందివచ్చే సమయంలో పంటను కోల్పోవడం మరియు పంటకు వచ్చే తెగుళ్లను అరికట్టడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ దాసుతో పాటు వ్యవసాయాధికారి నరసింహరావు, హార్టికల్చర్ ఆఫీసర్ మాధవిలత, జింకిభద్ర సర్పంచ్ ప్రతినిధి తామాడ చంద్రశేఖర్, వైస్ సర్పంచ్ సాహుకారి జాని, వార్డు మెంబర్లు పెద్దకోట అనంత్, తామాడ దిలీప్, తెలుకల బాబూరావు, తామాడ బాలరాజు, ఆనంద్, తామాడ కామేష్, పాపారావు, కాతారు శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో యువతలో చైతన్యం రావాలి

**ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.యుగంధర్ పిలుపు**

విశాలాంధ్ర-టెక్కలి : సర్దార్ భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ టెక్కలి ఎస్సీ మేనేజ్మెంట్ హాస్టల్‌లో, ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వలసదారుల దోపిడీ పరిపాలనను పారదోలి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన జాతీయ ఉద్యమంలో అనేకమంది బలిదానాలు చేశారని, అందులో విప్లవ విద్యార్థి యువజనులు తమ ప్రాణాలను తృణప్రాయం అర్పించారని, జైళ్లను, లాఠీలను, తూటాలను, ఉరికంబాలను చిరునవ్వులతో ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ విప్లవ ధ్రువతారని కొనియాడారు. కార్మిక వివాదాల బిల్లులకు ఢిల్లీ అసెంబ్లీలో చట్టాలుగా చేస్తున్న సమయంలో భగత్ సింగ్ పొగ బాంబులు వేసి కరపత్రాలు చల్లుతూ ఉపన్యాసాలు చేశారని, ఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదం నశించాలని బిగ్గరగా నినదీస్తూ యువతలో చైతన్య స్ఫూర్తి నింపి, యావత్ భారతదేశ యువతను ఉత్తేజపరిచి దేశ స్వాతంత్రం కోసం జరిగే స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో యువతను భాగస్వామ్యం చేయడంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అంతర్జాతీయ నియమాలను తుంగలో తొక్కి విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను ఉరితీసే ముందు ఉరికొయ్యలను సైతం వారు ముద్దాడారని కొనియాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వరుసగా అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు కావస్తుంది. అయినా కూడా సమస్త రంగాలను సంక్షోభంలోకి నెట్టుతూ, ముఖ్యంగా జాతీయ నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తూ, కార్పోరేట్ కరణ చేస్తూ రిజర్వేషన్లకు పాతర వేస్తున్నారని మండిపడ్డారు. అతిపిన్న వయసులోనే భారతదేశం స్వాతంత్రం కోసం ఆ ఉద్యమంలో పోరాడి ప్రాణ త్యాగం చేసినటువంటి సర్దార్ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తూ వారి ఆశయాలకు తూట్లు పొడిచే వారిపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను వక్రీకరించడానికి ప్రయత్నిస్తుందని, దీనిని ప్రతి ఒక్కరు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఇవ్వకపోగా, ఉన్న ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని, ఇప్పటికైనా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు హేమంత్, బాలకృష్ణ, కృష్ణ, చిరంజీవి, సింహాచలం, తదితరులు పాల్గొన్నారు.

## ఈ గౌరవం శ్రీకాకుళానికే అంకితం

**ఐజేయూ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు**

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : భారత జర్నలిస్టు ఉద్యమ పితామహుడు మానుకొండ చలపతిరావు (ఎంసి) జన్మించిన మట్టికి ప్రతినిధిగా, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ జాతీయ కార్యవర్గంలో తనకు స్థానం లభించినట్టు భావిస్తున్నానని, ఈ గౌరవం శ్రీకాకుళానికే అంకితమని నల్లి ధర్మారావు ప్రకటించారు. ఇటీవల చండీఘడ్‌లో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశం లో ఆయన, కార్యవర్గ సభ్యుడిగా, ఏకగ్రీవంగా ఎన్నికైన తరువాత, గురువారం శ్రీకాకుళం వచ్చిన సందర్భంలో స్థానిక క్రాంతి భవన్‌లో వివిధ సంస్థలు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశాయి. సత్కారం తరువాత ఆయన మాట్లాడారు. 1987లో, జిల్లాలో యూనియన్ శాఖ ఏర్పాటు నుంచి వివిధ స్థాయిల గుర్తింపు, గౌరవాలను తమ నాయకత్వం ఇచ్చిందని, రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రకు తొలి అధ్యక్షునిగా ఎంపిక చేసిందని ధర్మారావు చెప్పారు. ఆ బాధ్యత తరువాత, చిన్న, మధ్యతరహా వార్తాపత్రికల సంఘానికి అధ్యక్షునిగా ఎంపిక చేసిందన్నారు. అదే సమయంలో జాతీయ కార్య వర్గంలో ప్రత్యేక ఆహ్వానితునిగా నియమించిందని గుర్తు చేసుకున్నారు. నవ్యాంధ్ర నుంచి తొలిసారిగా ఈ గౌరవం దక్కిందని, చండీఘడ్‌లో జాతీయ కార్యవర్గంలో స్థానం కల్పించిందని చెప్పారు. తనను జర్నలిస్టుగా, జర్నలిస్టుల నాయకునిగా అంచెలంచెలుగా పెంచిన శ్రీకాకుళం మట్టికి దక్కిన గౌరవంగా భావిస్తూ, ఇది శ్రీకాకుళానికే అంకితమన్నారు. యూనియన్‌కు విధేయంగా ఉంటూ, అవకాశవాదం తెలియకుండా పనిచేయడం, దీనికీ కారణమన్నారు. తన ఉన్నతికి అడుగడుగునా సహకరించి,జాతీయ స్థాయిలో తనను నిలిపిన జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షులు అంబటి ఆంజనేయులు, సెక్రటరీ జనరల్ బల్వీందర్ సింగ్ జమ్ము,పూర్వ అధ్యక్షులు దేవులపల్లి అమర్, సీనియర్ నాయకులు డి.సోమసుందర్, ఎ.సురేష్ కుమార్, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐవి సుబ్బారావు, చందు జనార్ధన్‌లకు ధర్మారావు ధన్య వాదాలు తెలిపారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి సనపల నర్సింహులు, అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతాడ కృష్ణారావు, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూన పాపారావు, స్వామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంవి మల్లేశ్వరరావు, యూనియన్ జిల్లా అధ్యక్షులు చింతాడ అప్పల నాయుడు, ఇస్కఫ్ జిల్లా కార్యదర్శి జివి నాగభూషణ్, స్వామ్నా జిల్లా నాయకులు నవ చైతన్య, చౌదరి సత్యనారాయణ, దుర్గమహంతి రామారావు, విశాలాంధ్ర బుక్ హౌస్ బ్రాంచి మేనేజర్ ఎచ్చెర్ల రవికుమార్ తదితరులు మాట్లాడారు.

## కాలనీవాసులచే బస్ షెల్టర్ నిర్మాణానికి శ్రీకారం

విశాలాంధ్ర-ఆమదాలవలస : పట్టణంలోని వెంగళరావు కాలనీ జంక్షన్ వద్ద బస్ షెల్టర్ నిర్మాణానికి ఆ కాలనీవాసులు చందాలు వేసి షెల్టర్ నిర్మాణం చేపడుతున్నారు. గురువారం ఉదయం భూమి పూజ నిర్వహించి నిర్మాణ సామాగ్రిని ఏర్పాటు చేశారు. నూక అప్పలనాయుడు, కుప్పిలి సత్యనారాయణ, పాతిన గిరి వారి పెద్దల జ్ఞాపకార్థం బస్ షెల్టర్ నిర్మాణానికి కొంత మొత్తాలను జమ చేశారు. అలాగే స్థానిక నాయకులు బొడ్డేపల్లి రవికుమార్, బొడ్డేపల్లి సూర్యరావులు మరికొంత మొత్తాన్ని నిజం చేసి కాలనీవాసుల సహాయంతో నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఈ నిర్మాణానికి సుమారు 50 వేల రూపాయలకు ఖర్చు అవుతుందని అందుకు తగిన మొత్తాలను సమకూర్చమని వారు తెలిపారు. కీర్తిశేషులైన వారి జ్ఞాపకార్థం షెల్టర్ నిర్మించాలని తీర్మానించమన్నారు. ఎదురుగా ఒక షెల్టర్ ఉన్నప్పటికీ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ మీదుగా ఇటు అటు వైపు వాహనాలు వచ్చి పోయేటప్పుడు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ ప్రాంత ప్రయాణికులకు షెల్టర్ వినియోగ పడుతుందని స్థానికులంటున్నారు.

## 'సమాచార దర్శిని'ని కలెక్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ (యుజేఎఫ్) రూపొందించిన ఉత్తరాంధ్ర సమగ్ర సమాచార దర్శిని (హ్యాండ్ బుక్) కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ ఆవిష్కరించారు. అరసవల్లి సూర్యనారాయణస్వామి సన్నిధిలో బుధవారం ఉగాది పూజల అనంతరం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కి పలు సూచనలు సలహాలు ఇచ్చి అభివృద్ధికి పాటుపడాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, యు జే ఎఫ్ నాయకులు చౌదరి లక్ష్మణ రావు, ఎస్. కనకారావు, ఏపీబీసీ అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగురు ఉమా మహేశ్వరరావు, పలువురు జర్నలిస్టులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చినుకుపడితే చిత్తడిగా ఎస్సీ హాస్టల్

**- పాలకుల నిర్లక్ష్యంకి సాక్ష్యం ఈ పరిస్తితి**
**- డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి**

విశాలాంధ్ర-కొత్తూరు : కొత్తూరులో గల ఎస్సీ విద్యార్థుల వసతి గృహం అధ్వాన్నంగా ఉందని, చినుకు పడితే చిత్తడిగా తయారయ్యి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇది పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి అన్నారు. కొత్తూరులోని ఎస్సీ వసతి గృహాన్ని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీ వల కురిసిన వర్షాలకు ఈ హాస్టల్‌లోకి వరద నీరు భారీగా చేరుకుందని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే హాస్టల్‌లోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చిన్న పాటి వర్షానికే పరిస్తితి ఇలా ఉంటే రాబోయే వర్షాకాలంలో పరిస్తితి దారుణంగా ఉంటుందని, రాత్రి సమయంలో ఇలాంటి పరిస్థితి వస్తే విద్యార్థులు ఏమవ్వాలని ప్రశ్నించారు. ఆర్థికంగా వెనుకడినవారి పిల్లలే ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటారని, వారి కోసం ఖర్చు పెట్టాల్సిన నిధులు పక్కదారి పట్టడంవలనే ఇలాంటి పరిస్థితులు దాపురిస్తున్నాయన్నారు. వెంటనే జిల్లాలోని అన్ని వసతి గృహాలను అధికారులు సందర్శించి ఇలాంటి పరిస్థితులు ఏర్పడకుండా చర్యలు తీసుకొని, విద్యార్థులకు మంచి ఆహారంతో పాటు మంచి వాతావరణం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఇబ్బందులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడతామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బడే కర్రెన్న, వెంటరావు తదితరులు ఉన్నారు.

## బొంతల కోటి కృష్ణారావుకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన ప్రముఖ మృదంగ విద్వాంసులు బొంతల కోటి కృష్ణారావుకు కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ చేతులమీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీచక్ర పెరుమాళ్ స్వామివారి ఆలయం ధర్మకర్తలు పి.కృష్ణారావు, పివిఎస్ రాంబాబు, పి.విజయ కృష్ణ కుసుంపురం గ్రామస్తులతో పాటు ఉద్దానం కళాకారులు బొంతల కోటి కృష్ణారావుకు అభినందనలు తెలియజేశారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-ఎచ్చర్ల : మండలంలోని పలు గ్రామాల్లోని, శ్రీకాకుళం నగరంలో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 1200 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సూర శ్రీనివాసరావు గురువారం అందజేశారు. కొద్ది రోజుల్లో 10వ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు అట్ట, పెన్ను, పెన్సిల్ తదితర పరీక్ష సామాగ్రి అందజేశారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**- భగత్ సింగ్ స్ఫూర్తితో యువతలో చైతన్యం రావాలి**
**- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు**

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్/నరసన్నటపే: సర్దార్ భగత్ సింగ్ 92 వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఫ్ శ్రీకాకుళం నగరంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వలసదారుల దోపిడీ పరిపాలనను పారదోలి భారతదేశాన్ని విముక్తి చేయడం కోసం జరిగిన జాతీయ ఉద్యమంలో అనేకమంది బలిదానాలు చేశారని, అందులో విప్లవ విద్యార్థి యువజనులు తమ ప్రాణాలను తృణప్రాయం అర్పించారని, జైళ్లను, లాఠీలను, తూటాలను, ఉరికంబాలను చిరునవ్వులతో ముద్దాడిన సర్దార్ భగత్ సింగ్ విప్లవ ధ్రువతారని కొనియాడారు. సామ్రాజ్యవాదులు అంతర్జాతీయ నియమాలను తుంగలో తొక్కి విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులను ఉరితీసారని, ఉరి కొయ్యలను సైతం ముద్దాడినటువంటి భారత దేశ ముద్దుబిడ్డ సర్దార్ భగత్ సింగ్ అని అన్నారు. కార్మిక వివాదాల బిల్లులకు ఢిల్లీ అసెంబ్లీలో చట్టాలుగా చేస్తున్న సమయంలో భగత్ సింగ్ పొగ బాంబులు వేసి కరపత్రాలు చల్లుతూ ఉపన్యాసాలు చేశారని, లిఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదం నశించాలని బిగ్గరగా నినదీస్తూ యువతలో చైతన్య స్ఫూర్తి నింపి, యావత్ భారతదేశ యువతను ఉత్తేజపరిచి దేశ స్వాతంత్రం కోసం జరిగే స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో యువతను భాగస్వామ్యం చేయడంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అంతర్జాతీయ నియమాలను తుంగలో తొక్కి విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను ఉరితీసే ముందు ఉరికొయ్యలను సైతం వారు ముద్దాడారని కొనియాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వరుసగా అధికారం చేపట్టి తొమ్మిది సంవత్సరాలు కావస్తుంది. అయినా కూడా సమస్త రంగాలను సంక్షోభంలోకి నెట్టుతూ, ముఖ్యంగా జాతీయ నూతన విద్యా విధానం 2020 పేరుతో విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తూ, కార్పోరేట్ కరణ చేస్తూ రిజర్వేషన్లకు పాతర వేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న నరేంద్ర మోడీ ఇవ్వకపోగా, ఉన్న ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తున్నారని, ఇప్పటికైనా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు పరచాలని డిమాండ్ చేశారు. లౌకిక భారత రక్షణకై విద్యార్థి యువజనులు భగత్ సింగ్ స్ఫూర్తితో నడుం బిగించి పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శివ, అఖిల్, కుమార్, అరవింద్, రాజు, బాలాజీ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

- అలాగే నరస్నపేటలో ఏఐవైఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఈయనతోపాటు నరసన్నపేట ఏఐవైఎఫ్ నాయకులు ఆర్. అరవింద్, సందీప్, ధనరాజ్, సాయి, ఢిల్లీ శ్వరరావు, సిద్దు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్‌సింగ్ వర్ధంతి

**విశాలాంధ్ర-పలాస :** దేశం కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన అమరవీరుడు భగత్‌సింగ్ 92వ వర్ధంతిని గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అఖిల భారత విద్యార్థి సమైఖ్య, అఖిల భారత యువజన సమైఖ్య, (ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్) విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.రవి, ఎఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి జె.వెంకటరావులు మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను లెక్క చేయకుండా ఉరికంబాలకు వేలాడారని, వారి త్యాగ ఫలితమే ఈ రోజు మనం అనుభవిస్తున్నామని అన్నారు. వారి త్యాగాలు వృధా పోనియ రాదని, దేశం కోసం దేశ సమగ్రాభివృద్ధి కోసం యువజన విద్యార్థులు ముందుండాలని పిలుపునిచ్చారు. యువతకు ఉత్తేజం పోరాట కాంతి కిరణం భగత్‌సింగ్ అని, ఆయన 23 సంవత్సరాల వయస్సులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. 2008లో ఇండియా టూ నిర్వహించిన సర్వేలో గొప్ప భారతీయుడుగా భగత్‌సింగ్ గుర్తించారని గుర్తు చేశారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని ప్రాణబిక్ష పెట్టమని వేడుకుంటే ఉరి శిక్ష తప్పుతుందని, తెలిసినా ఉరి కంబాడినికే ముద్దాడిన ధీరుడు భగత్‌సింగ్ అని అన్నారు. భగత్‌సింగ్ జయంతి, వర్ధంతిలను ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే భగత్‌సింగ్‌ను భారతరత్నగా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు పవన్, బద్రి ధనుంజయ, క్రిష్ణ, ఎఐవైఎఫ్ నాయకులు మోహన్‌లు పాల్గొన్నారు.

**కాశీబుగ్గలో :** భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా గురువారం మండలం బొడ్డపాడు గ్రామంలో నిర్వహించారు. అమరుల స్మారక భవనంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో సన్యాసిరావు, మద్దిల రామారావులు పాల్గొన్నారు. అలాగే మామిడిపల్లి గ్రామంలో ఎస్.జగన్ అధ్యక్షతన భగత్‌సింగ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రమేష్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను 1931 మార్చి 23వ తేదీన బ్రిటిష్ పాలకులు ఉరి తీసి 92 సంవత్సరాలు అవుతున్నా భగత్‌సింగ్ కలలుగన్న సమాజం ఇంకా ఏర్పడలేదని, గొప్ప లౌకిక ప్రజాస్వామ్య దేశం కోసం భగత్‌సింగ్ కలలుగన్నారని అన్నారు. ఆయన పోరాట ఫటిమ మనస్ఫూర్తితో త్యాగ నిరతతో లౌకిక ప్రజాస్వామిక భారతదేశం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.సోమేశ్వరరావు, జోగారావు, యర్రయ్య, జగన్, క్రిష్టారావులు పాల్గొన్నారు.

**పిడిఎస్‌యు ఆధ్వర్యంలో :** భగత్‌సింగ్ ఉద్యమ స్ఫూర్తితో లౌకిక భారత రక్షణకై విద్యార్థులు యువకులు, మేదావులు ఉద్యమించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దిల వినోద్ అన్నారు. భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా పలాసలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ కలలుగన్న సమాజం కోసం కుల, మత, లింగ బేధాలులేని ఒక నూతన సమాజం కోసం లౌకిక ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణ కోసం పనిచేయడమే భగత్‌సింగ్‌కు మనం ఇచ్చే నివాళి అవుతుందని అన్నారు. కార్యక్రమంలో విజయ్, బాలరాజు, రవిలు పాల్గొన్నారు.

**మందసలో:** మండలం పొత్తంగిసిరిపురం ఉన్నత పాఠశాలలో

భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విశ్వనాధం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ముగ్గురు అమర వీరుల త్యాగాల కోసం విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమనాద్, సింహాచలపతి, కరుణాకర్, భీమారావు, తుంబేశ్వర చౌదరి, రుద్రయ్య, తనూజ, శశి, బాబూరావు, మోహనరావు, వేణుగోపాల్, జయలలిత, లక్ష్మీలు పాల్గొన్నారు.

**సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి...**

**పాతపట్నంలో :** సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల

92వ వర్ధంతి కార్యక్రమం, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో, మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పాతపట్నం మెయిన్ లో ప్రధానోపాధ్యాయులు బట్ట రవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామరాజు, రవి మాట్లాడుతూ- భారత స్వాతంత్ర్య సమరయోధులు, ప్రఖ్యాత ఉద్యమకారులు అయిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ బ్రిటీష్ వారితో పోరాడి ప్రాణాలు కోల్పోయిన గొప్ప దేశభక్తులని, నిత్య స్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. చినబాబు, ఎన్.ఈశ్వరమ్మ, విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులైన జి. మధుర వేణి, పి. స్వప్న, బి.లత, కే.పుష్ప, జి.దేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఏకలవ్య స్కూల్‌లో :** భారతమాతను బ్రిటిష్ వారి దాస్య

సుంకలాల నుండి విడిపించి దేశానికి స్వాతంత్రం రావటానికి కృషిచేసిన విప్లవ యోధుల్లో భగత్ సింగ్ ఒకరని, మూడు సంవత్సరాల వయసులో తుపాకీ మొక్కలు నాటిన విప్లవబాలుడు భగత్ సింగ్ 20 సంవత్సరాల వయసులో బ్రిటిష్ వారిని గడగడలాడించిన విప్లవయోధుడని, 23 సంవత్సరాల వయసులో దేశం కోసం ప్రాణాల సైతం త్యాగం చేసిన వీరుడు మన భగత్ సింగ్, అని గురాడి అప్పన్న అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య స్కూల్ ప్రిన్సిపాల్, స్కూల్ సిబ్బంది, ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం, బి చిన్నబాబు, ఏ.రామారావు, ఆదివాసి సంఘ నాయకులు, ఏకలవ్య స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

**కవిటిలో :** నేటి విద్యార్థులకు భగత్ సింగ్ ఆదర్శప్రాయుడని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బిందు మాధవి అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రమైన కవిటి కళ్యాణి

స్కూల్ లో రాజ్ గురు సుఖదేవ్ భగత్ సింగ్ 92 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భగత్ సింగ్ చిత్రపటానికి విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి ప్రిన్సిపల్ బింద మాధవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం రావడానికి కృషి లో భగత్ సింగ్ పాత్ర కీలకమని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని ఆశయాలు కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**మెళియాపుట్టిలో :** భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా మండలంలోని జలకలింగుపురం గ్రామంలో మండల జనసేన నాయకులు దుక్క బాలరాజు ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న ప్రఖ్యాత ఉద్యమకారుదన్నారు. ఢిల్లీ వీధులలో ఎర్ర కాగితాలను జల్లి ప్రజలను చైతన్య పరిచాడని, విప్లవం వర్ధిల్లాలన్న నినాదాన్ని ఇచ్చారన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఒకడన్నారు. ఈ కారణంగానే షహీద్ భగత్‌సింగ్‌గా కొనియాడ బడుతున్నారన్నారు. 23 మార్చి 1931న భగత్ సింగ్‌తోపాటు తన సహచరులు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను లాహెూర్‌లో ఉరితీశారన్నారు. భగత్ సింగ్ సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు యువజన సంఘం అధ్యక్షుడు మజ్జి సతీశ్ కుమార్, బొల్ల సింహాచలం, వత్రీ మణికంఠ, గేదెల రవికుమార్, నక్క లింగరాజు, నడీమింటి పాల్గునరావు, సేనాపతి జగదీశ్, సవర ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

**సంతబొమ్మాళిలో :** భారతదేశ స్వాతంత్ర్య సాధన కొరకు ప్రాణ

త్యాగం చేసిన భగత్‌సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ చిరస్మరణీయులని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోరుభద్ర ప్రధానోపాధ్యాయులు టి.వి.రమణ మూర్తి అన్నారు. అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా పాఠశాల ఆవరణలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, దేశభక్తి కి, ధైర్యానికి ప్రతీక భగత్ సింగ్ అని అన్నారు. ఎ.పి.ఎస్.ఎస్. టి.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాడాన రాజు మాట్లాడుతూ, అమర వీరుల ప్రాణ త్యాగాల ఫలమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని అన్నారు. నేటి విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తి ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా సంతబొమ్మాళి ప్రధానోపాధ్యాయులు బి.కామరాజు, ఆదికేశవ రెడ్డి ఉపాధ్యాయులు పంగ తిరుపతిరావు, టి.లోకేశ్వర రావు, బి.తాతారావు, ఉమా శంకర్, కొన్ని త్రినాధరావు, వెంకటరెడ్డి, ఎర్రయ్య, లక్ష్మణ రావు, తవిటి రెడ్డి, గోపాల రెడ్డి, రమణమ్మ, ఉమా దేవి, నాగమణి, విజయ లక్ష్మి, పాల్గొన్నారు.

**లావేరులో :** మండలం అదపాక జిల్లా పరిషత్ ఉన్నత

పాఠశాలలో అమరవీరుల దినోత్సవం జరిగింది. హెచ్ఎం వి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముందుగా అమరవీరులు భగత్ సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్‌ల చిత్ర పటానికి హెచ్ఎం, స్టాఫ్ సెక్రెటరీ కాగాన ముకుందరావు యుటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్, జెవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంటి గిరిధర్ లు పూల మాలతో అలంకరించి వారి త్యాగాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిధర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తృణ ప్రాయంగా ప్రాణాలను అర్పించిన మహా నాయకులు భగత్ సింగ్, రాజ గురు, సుఖ్ దేవ్ లని వారి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడ్డేపల్లి జగన్నాథరావు, ఎన్.కృష్ణా రావు, పి.లక్ష్మణరావు, గుంటుకు మురళీ, పి ఉదయ్ కుమార్, ఎ. వాసుదేవరావు, ఎం. గుణ లక్ష్మి, ఎంపీ కామేశ్వర రావు, ఎస్ రాజేశ్వరి, బి. నరసింహులు, జి. నరేంద్ర విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధార్ అప్‌డేట్లో పెద్దపద్మాపురం రాష్ట్రంలో ప్రథమ స్థానం

**విశాలాంధ్ర-మెళియాపుట్టి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఇటీవల ఆధార్ కార్డులను అప్డేషన్ ప్రతి ఒక్కరూ చేసుకోవాలని ఎంపిడిఓ చంద్రకుమారి ఇటీవల కాలంలో ప్రకటన చేసిన విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో మండలంలోని పెద్దపద్మపురం సచివాలయం కు సంబంధిత డిజిటల్ అసిస్టెంట్ మూల దిలీప్ ఒక రోజులో 165 మంది ఆధార్ లను అప్డేట్ చేసి రికార్డు సృష్టించారు. దీంతో జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో కూడా ప్రథమ స్థానం సాధించడంతో సచివాలయ పంచాయతీ కార్యదర్శి అప్పారావు ఆధ్వర్యంలో ఎంపీటీసీ హంసమ్మ రుషి, సర్పంచ్ మాలతి జయలక్ష్మిలు డిజిటల్ అసిస్టెంట్ ను అభినందిస్తూ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్పంచ్ ప్రతినిధి శ్రీధర్, మాజీ సర్పంచ్ ప్రతినిధి, రిటైర్డ్ ఉపాధ్యాయులు లింగాల సంజీవరావు, పద్మ గ్రామ సర్పంచ్ రామచంద్ర మజ్జి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తేజేశ్వరరావు, వీఆర్వో శామ్యూల్, పంచాయతీ పాలకమండలి సభ్యులు, గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది, తదితరులున్నారు.

## మంచికి, మానవత్వానికి ప్రతీక రంజాన్

**- సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ యువనాయకులు గొండు శంకర్**

**- ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ :** మంచికి, మానవత్వానికి ప్రతీక రంజాన్ అని, సమస్త మానవాళికి రంజాన్ హితాన్ని బోధిస్తుందని సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు, టీడీపీ నియోజకవర్గ యువనాయకులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని టౌన్‌హాల్ రోడ్డులో ఉన్న శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో గురువారం రంజాన్ మాసం ప్రారంభం పురస్కరించుకొని గొండు శంకర్ ఆధ్వర్యంలో పేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర దైవ గ్రంథం ఖురా రంజాన్ మాసంలో అవతరించిందని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏప్రిల్ 4న ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్టు గొండు శంకర్ తెలిపారు. అవకాశం ఇస్తే మీ అందరికీ సేవ చేస్తూ, మీ కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం రూరల్, నగర పరిధిలోని ముస్లీం కుటుంబాలకు 200 రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పాండ్రంకి శంకర్ అంబటి లక్ష్మి రాజ్యం, టీడీపీ సీనియర్ నాయకులు పి.వి రమణ, టీఎన్ టీయుసి నియోజకవర్గం అధ్యక్షులు దొండపాటి నవీన్, టీఎన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గం ప్రెసిడెంట్ రెడ్డి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్ల నాగేంద్ర యాదవ్, రాష్ట్ర కళ్యాణరామ్, జిల్లా ఎన్టిఆర్ ఫాన్స్ ప్రెసిడెంట్ బుర్రి మధు, దేవల్ల విస్సు, రఫీ, పద్మ, మైలపిల్లి నర్సింహమూర్తి, జామియా మసీదు ఇమామ్ అబ్దుల్ వహాబ్, మహ్మద్, నహారా ఖాన్, వర్క్‌షాప్ బాష, షేక్ నిజాముద్దీన్, భాషా షరీఫ్, ఎండీ రఫీ, షేక్ హుస్సేన్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28 నుంచీ హాటకేశ్వర స్వామి కళ్యాణం యాత్రా మహోత్సవాలు

**విశాలాంధ్ర-(శ్రీకాకుళం రూరల్:** నియోజక వర్గ పరిధి రూరల్ మండలం సింగుపురం గ్రామంలో కొలువై ఉన్న పార్వతీ, కొండమ్మ, సమేత శ్రీ హాటకేశ్వర స్వామీ కళ్యాణ మహోత్సవాలు ఈ నెల.28. నుంచీ జరుగుతాయని ఆలయ ప్రధాన అర్చకులు పెంట.రామకృష్ణ శర్మ,చిట్టిబాబు శర్మ, ఆలయ ఆనువంశిక ధర్మకర్త, రూరల్ మండల కన్వీనర్ స్థానిక గ్రామ సర్పంచ్ గుండ. ఆదిత్య నాయుడు తెలిపారు. ఈ.మేరకు ఆలయ ప్రధానమండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో యాత్రా మహోత్సవ వివరాలను వెల్లడించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి ఈ.ఓ. టి.శివకేశవరావుతో కలిసి చైత్ర శుద్ధ సప్తమి మంగళవారం ఈనెల 28న ధ్వజారోహణంతో ప్రారంభమై వచ్చేనెల ఏప్రియల్ 7వ తేదీ శుక్రవారం వరకూ ప్రతీరోజు నిర్వహించే.. హాటకేశ్వర స్వామీ.కళ్యాణ మహోత్సవాల్లో భాగంగాజరిగే కార్యక్రమాలు,వివిధ సాంస్కృతిక, సాంఘిక, పౌరాణిక కార్యక్రమాల వివరాలతో కూడిన బ్రోచర్.ను ఈ సందర్భంగా వీరు విడుదల చేశారు. ప్రశాంత వాతావరణంలో స్వామీ. వారి యాత్రా మహోత్సవాలు నిర్వహణకు ప్రజలంతా సహకరించాలని కోరారు. గత.ఏడాది కరోనా ప్రభావంతో ఈ యాత్రా మహోత్సవాలు నిర్వహించుకోలేక పోయామని తెలిపారు. ఈ ఏడాది ప్రజలంతా సహకరించాలని కోరారు.ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి యాత్రా మహోత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు గ్రామస్థులంతా సహకరించాలని, మన గౌ రవాన్ని కాపాడాలని కోరారు. ప్రశాంత వాతావరణంలో స్వామీ వారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహణకు అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని గ్రామ సర్పంచ్, ఆలయ ఆనువంశికధర్మ కర్త,రూరల్ మండల కన్వీనర్ గుండ. ఆదిత్య నాయుడు తెలిపారు. ముందుగా శ్రీశోభకృత్ నామ సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని పంచాంగ శ్రవణం, అన్నీ రాశుల వారికి రాశి ఫలితాలు, తదితర అంశాలపై శుభా అశుభ ఫలితాలను వినిపించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సచివాలయ సేవలు మరింత మెరుగుపర్చాలి

**- జీఎస్ డబ్ల్యుఎస్ వాసుదేవరావు**

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి :** సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత మెరుగు పర్చాలని జీఎస్‌డబ్ల్యూఎస్ వాసుదేవ రావు, టెక్కలి డీఎల్‌డీఓ అలివేలు మంగమ్మలు అన్నారు. గురువారం మండలంలోగల చీపుర్లపాడు, వంద్రాడ సచివాలయాలను వీరు సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు, సచివాలయ అధికారుల పనితీరు, హాజరు పట్టిక తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ పనుల కోసం సచివాలయం వచ్చిన ప్రజలకు వెంటనే వారి పనులు చేసి పంపించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలు అందజేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుప్పిలి ఫనేంద్రకుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలాస బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**విశాలాంధ్ర-పలాస :** పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను గురువారం ప్రస్తుత అధ్యక్షులు తాండ్ర మురళీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులుగా ఎన్, విశ్వేశ్వర పట్నాయిక్, ఉపాధ్యక్షులు ఎం.డి ఫైయాజ్ అహ్మద్ (ఘని), కార్యదర్శిగా పిండి వెంకటరావు, సంయుక్త కార్యదర్శి జి.ఎం.ఎస్.అనిల్‌రాజు, కోశాధికారిగా వాకాడ రవికుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాధులంతా నూతన కార్యవర్గంను అభినందించారు.

## ఎల్ఎల్‌బి స్పెషల్ బీఈడీ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో మహాత్మ జ్యోతిరావు పూలే న్యాయ కళాశాలలో మూడేళ్ల ఎల్.ఎల్.బి కోర్సులో ప్రవేశానికి గురువారం స్పాట్ అడ్మిషన్లు నిర్వహించారు. వర్సిటీలోని ఎల్ఎల్ బి కోర్సు కు బి సి ఐ గుర్తింపు లేకపోవడంతో లా సెట్ 2022లో రెండుసార్లు కౌన్సిలింగ్ కు నోచుకోలేదు. దీంతో వర్సిటీ అధికారులు ప్రయత్నించి బిసిఐ గుర్తింపు తీసుకువచ్చారు. వర్సిటీలో ఎల్ఎల్బి కోర్సులో 60 సీట్లకు స్పాట్ అడ్మిషన్లు చేపట్టగా లాసెట్ రాసిన 30 మంది విద్యార్థులు హాజరయ్యారు. అలాగే వర్సిటీ విద్యా విభాగం పరిధిలో స్పెషల్ బీఈడీ లో మిగులు సీట్లకు నిర్వహించిన స్పాట్ అడ్మిషన్ లో ఏడుగురు విద్యార్థులకు ప్రవేశం కల్పించారు. వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య పర్యవేక్షణలో కోర్స్ కోఆర్డినేటర్లు డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ స్వామి నాయుడు ఆధ్వర్యంలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ జరిగింది.

## పాత మేఘవరంలో చలివేంద్రం ఏర్పాటు

**విశాలాంధ్ర-సంతబొమ్మాళి :** ఈ మండలం మేఘవరం పంచాయతీ, పాతమేఘవరం గ్రామంలో యూత్ ఆఫ్ పాత మేఘవరం ఆధ్వర్యంలో, యూత్ ఆఫ్ గాడి గణేష్ సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షుడు సూరాడరాజు మాట్లాడుతూ, వేసవికాలం వచ్చిన సమయంలో ఈ ప్రాంతంలో ప్రయాణికులు కు దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సభ్యులు అమ్మోరు, నందుపల్లి రామారావు, బైపల్లి లక్ష్మణ, వాసు, గుంటు రమేష్, యువకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల మండల టీడీపీ హర్షం

**విశాలాంధ్ర-కవిటి:** ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య ఫలితం వెలువడిందని టీడీపీ తరపున బరిలోకి దిగిన పంచుమర్తి అనురాధ విజయం తెలుగుదేశం పార్టీకి శుభ పరిణామం అని మాజీ జడ్పిటిసి సభ్యుడు పొందల కృష్ణారావు, బి రమేష్, ఎస్ వి రమణ, టిడిపి యూత్ మీడియా కోఆర్డినేటర్ సంతోష్ పట్నాయక్ తోపాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పొందల కృష్ణారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కి 23 ఓట్లు రావడంతో అనురాధ విజయం సాధించారని వైసీపీ నుంచి క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలుస్తోందనీ తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

**మేజరు పంచాయతీ సర్పంచ్ సంజీవరావు**

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి :** మేజరు పంచాయతీ పరిధిలో పెద్ద పొందరవీధి కాలని వాసులు గత కొనేళ్ళుగా మంచినీటి కోసం ముఖ్యంగా వేసవిలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీ సర్పంచ్ కాళ్ళ సంజీవరావుకు వివరించారు. అయన వెంటనే స్పందించి గురువారం స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ కావ్యతో పెద్దపొందరవీధిని పరిశీలించారు. మరో వారం రోజులలో ఈ కాలనీకి ప్రతి రోజు మంచినీరు అందేవిధంగా చర్యలు చేపడతామని వారు కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. వైఎస్సార్ జలసిరి పథకం ద్వారా ఇంటింటికి కొళాయిలు వేసి తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బోయిన క్రిష్ణారావు, ఇర్రి చిరంజీవి తదితరులు ఉన్నారు.

## డిగ్రీ రెండో సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలు విడుదల

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థుల రెండో సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలను గురువారం విడుదల చేశారు. 2015 -16 నుంచి 2019 - 20 విద్యా సంవత్సరం వరకు డిగ్రీ చదివి రెండో సెమిస్టర్ తప్పిన విద్యార్థులకు నవంబర్లో ఈ పరీక్షలు నిర్వహించారు. సిలబస్ మారిన కారణంగా ఈ విద్యార్థులకు ప్రత్యేకంగా సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు అన్ని గ్రూపుల్లో కలిపి మొత్తం 4,728 మంది హాజరు కాగా 2,224 మంది ఉత్తీర్ణులై 47.03% ఫలితాలు సాధించారు. వర్సిటీ వెబ్సైట్లో ఫలితాలు వివరాలను అందుబాటులో ఉంచామని డీన్ డాక్టర్ ఎస్ ఉదయ్ భాస్కర్ తెలిపారు.

## ఇంద్రాక్షమ్మకు అరటి గెలల నైవేద్యం

**విశాలాంధ్ర-జలుమూరు :** మండలంలోని పంగవానిపేటలో వెలసిన ఇంద్రాక్షమ్మ ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పంగవానిపేటతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు ఇంద్రాక్షమ్మకు అరటి గెలలు నైవేద్యం సమర్పించారు. ఆలయం వద్ద అరటి గెలలు కట్టి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతి ఏడాది ఉగాది పండగ రోజున అమ్మవారికి ముర్రాటలతో చల్లదనం చేస్తారు. భక్తులు అధికంగా తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు.

# మున్సిపాలిటీ వైసీపీలో ఆధిపత్య పోరు

**- ఉత్సవ విగ్రహంలా చైర్మన్... - ఆరుగురు సూపర్ చైర్మన్లు**

**- గాడి తప్పుతున్న పాలన**

**విశాలాంధ్ర-పలాస:** పలాస నియోజకవర్గంలో ప్రధాన కేంద్రమైన పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో అధికార పార్టీ అధిపత్య పోరు సాగుతోంది. వైసీపీ అవిర్భావం నుంచి పార్టీ జెండా పట్టుకొని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించిన మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధికారాల్లోకి మరో ఆరుగురు ఇదే పార్టీకి చెందిన వైసీపీ నాయకులు అధినాయకుని పేరును అడ్డం పెట్టుకొని ప్రతి విషయంలో జోక్యం చేసుకుంటున్నారన్న అపవాదు జోరుగా వినిపిస్తోంది. కోటి 60 లక్షల రూపాయలు పార్టీ క్రింద ఖర్చు పెట్టి ముళ్ల కిరీటమైన చైర్మన్ కుర్చీలో కూర్చున్న మొదటి రోజు నుంచి చైర్మన్ గిరిబాబుకు తలనొప్పిగా తయారైంది. పేరుకే అక్కడ చైర్మన్ బల్ల గిరిబాబుకు ప్రభుత్వ పరంగా చట్టబద్ధమైన అధికారాలున్నప్పటికీ ఆయన సజావుగా పాలన సాగించడానికి ఆరుగురు సూపర్ చైర్మన్లు అడ్డు తగులుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్ కూడా చైర్మన్ మాటను విని విననట్లు నటిస్తూ ఆ ఆరుగురి మాటలకే వత్తాసు పలుకుతున్నట్లు పలువురు అంటున్నారు. ఎటువంటి అధికార పదవులు లేని ఈ ఆరుగురు చెప్పిన మాటే కమిషనర్ వింటారని, దీంతో దిక్కుతోచని పరిస్థితుల్లో మున్సిపల్ కార్యాలయం ఎదుర్కొంటుందని విమర్శలున్నాయి. చైర్మన్ బల్ల గిరిబాబు ఆదేశాలు ఈ కార్యాలయంలో కమిషనర్ గాని, ఇతర ఉద్యోగులు గాని పట్టించుకోరు. చైర్మన్ పదవీ కేవలం దిష్టిబొమ్మలా తయారైందనే విమర్శలు కూడా ఉన్నాయి. కార్యాలయం పాలన, మున్సిపాలిటీ పాలన, ఈ ఆరుగురు సూపర్ చైర్మన్ల చేతుల్లోనే నడుస్తోందని, వారి ఆధిపత్యంతో మున్సిపల్ కార్యాలయంలో ప్రతి పనివారి కనుసన్నల్లోనే జరుగుతున్నాయని ప్రచారంలో ఉంది. మున్సిపాలిటీలో విచ్చలవిడిగా అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని, భవన నిర్మాణాలకు అనుమతులతో పాటు ఎటువంటి పనులు జరగాలన్నా వీరి ప్రమేయం లేకుండా జరగడం లేదనే విమర్శలున్నాయి. మున్సిపల్ కార్యాలయం వ్యవహారం వీరి అదుపు ఆజ్ఞలతో నడుస్తుండడంతో పాలన గాడి తప్పుతోంది. దీంతో మున్సిపాలిటీలో అధికార వైసీపీ నిలువునా చీలి పోయింది. పార్టీ ఆవిర్భావం నుంచి ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు ఒక వర్గంగా ఏర్పడి వీరి ఆర్థిక ఆరాచకాలు అధికారంలో జోక్యం పట్ల పలువురు నిరసన తెలియజేస్తున్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల ప్రభావం నుంచి ఇప్పటి వరకు పార్టీలో చేరిన వారంతా ఒక కూటమిగా ఏర్పడ్డం, ఆ కూటమిలో ఉన్న వారిలోనే ఈ ఆరుగురు సూపర్ చైర్మన్లు ఉన్నారని, పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. మరో ఏడాది కాలంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ ఎన్నికల కోసం ఐక్యమత్యంతో సమాయత్తం కావాల్సిన వైసీపీ పార్టీలో గందరగోళ పరిస్థితులు మున్సిపాలిటీలో ఏర్పడ్డాయి. విభేధాలు పరిష్కారించాల్సిన పెద్దలు మౌనం దాల్చడంతో పార్టీలో గ్రూపు తగాదాలు ముమ్మరవుతున్నాయి. వైసీపీలో వైసీపీ కార్యకర్తలే ప్రత్యార్థులుగా తయారయ్యారని, వైసీపీకి వైసీపీయే శత్రువుగా తయారయ్యే ప్రమాద పరిస్థితులు నెలకొన్నాయని పలువురు భావిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ గ్రూపు తగాదాలు ఎటువైపు మలుపు తిరుగుతాయోనని వైసీపీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు.

## రసాభాసగా సర్వసభ్య సమావేశం

**విశాలాంధ్ర-టెక్కలి :** టెక్కలి మేజర్ పంచాయతీలో సర్వసభ్య సమావేశం రసాబసగా జరిగింది. గురువారం జరిగిన టెక్కలి మేజర్ పంచాయతీ సర్వసభ్య సమావేశానికి 21 మంది సభ్యులు ఉండగా 14 మంది హాజరయ్యారు. పంచాయతీ ఈవో కున వినోద్ కుమార్ సర్పంచ్ జి. సుజాత పాటు సర్పంచ్ సోదరులు పెత్తనంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెలువత్తాయి ఈ నేపథ్యంలో సమావేశం జరుగుతుందా లేదా అనే ఉత్కంఠ సర్వత్ర నెలకొంది. గతంలో సర్వసభ్య సమావేశానికి ఆహ్వానం పలికినప్పటికీ సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో వాయిదా పడింది. అధికార వైయస్సార్ పార్టీ వార్డు సభ్యులు గా ఉన్నప్పటికీ సర్పంచ్ కార్యనిర్వహణ అధికారి ఏకపక్ష వైఖరికి నిరసిస్తూ సభ్యులు హాజరు కాలేదని తీవ్ర దుమారం రేగింది అయితే నేడు కూడా జరిగిన సమావేశం తీవ్ర రసభసగా మారింది. వార్డ్ మెంబర్ మాజీ ఈవో సువార్ రాజేశ్వరరావు పంచాయతీ ఈవో తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వర్షం కురిపించారు. కనీసం వార్డ్ మెంబర్లకు చెప్పకుండా పనులు చేయడం పంచాయతీ నిధులు వినియోగం పట్ల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వార్డు మెంబర్లు అంటే కనీసం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఈ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో మీడియా ప్రతినిధులను సైతం బయటికి వెళ్లి పోవాలని హుకుం జారీ చేయడం అధికార పార్టీ అహంకారానికి అర్థం పడుతుందని మీడియా ప్రతినిధులు కూడా ధ్వజమెత్తారు టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అవినీతి అక్రమాలు సర్పంచ్ మరియు సోదరులు ఆగడాలపై దర్యాప్తు చేయకపోతే భవిష్యత్తులో వైఎస్ఆర్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకునే పరిస్థితిలు ఉన్నాయని పార్టీ వార్డ్ మెంబర్లు వ్యాఖ్యానించడం విచారకరం అయితే ఈ సమావేశంలో హాజరైన మెంబర్స్ కనీసం సంతకాలు చేయలేదని తెలుస్తోంది.

## అయినా తీరు మారలేదు..!

**- చినుకు పడితే పల్లె ఛిద్రం**
**- నిస్తేజంలో సచివాలయాలు**

**విశాలాంధ్ర-ఆమదాలవలస:** పల్లెలు పట్టుకొమ్మలని ఊదరగొట్టే నాయకులు కనీస మౌలిక వసతులు అయిన మురుగునీటి కాలువలు, తాగునీరు కల్పనలో విఫలమవుతున్నారని చెప్పాలి. చిన్నపాటి చినుకులకే గ్రామాల వీధులు ఛిద్రం ఆవుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెలకు నిధులు కేటాయించినప్పటికీ ఆ నిధులు ఆవిరైపోతున్నాయి అన్న విమర్శలు ఉన్నాయి. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఏర్పాటుకు వైయస్సార్ ప్రభుత్వం చర్యలు చేపట్టినప్పటికీ గ్రామాల్లోని సచివాలయాలు నామకే నడుస్తున్నాయి. వాలంటీర్ వ్యవస్థ కూడా సక్రంగా పని చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. నిస్తేజంలో సచివాలయాలు అక్కడ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన పల్లెలు తీరు మారలేదని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయకపోవడం కారణంగా చినుకు పడితే చాలు వీధులు ఛిద్రం గా మారుతున్నాయి. గురువారం కురిసిన చిన్నపాటి వానకు వీధుల్లో నీరు పారి ఇళ్లల్లోకి చేరుతుంది. దీంతో ఎవరు ఇంటి ముంగిటి వారు చేసు కునే పరిస్థితుల్లో పడ్డారు. సచివాలయ వ్యవస్థ ఉన్నప్పటికీ గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు వివ రించాల్సి ఉండగా, శాడీలు చెప్పేందుకు గ్రామస్తులపై జులుం ప్రదర్శించేందుకే అక్కడ ఉండి విధులు నిర్వహిస్తూ వ్యవహరిస్తు న్నట్లు తెలుస్తోంది. సచివాలయంలో అన్ని శాఖలకు సంబంధించి సిబ్బంది ఉన్నప్పటికీ అన్నింట లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇటీవల రైతుల పండించిన ధాన్యాన్ని మిల్ల ర్లకు అందించడంలోనూ జియో ట్యాగ్ పేరుట చుక్కలు చూపిస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. వారు ప్రొక్యూర్ చేసిన దాన్యంలో క్వాలిటీ పేరుట 50 నుంచి 55 రీడింగ్ చూపుతోందని మిగిలినదంతా తేమశాతమే అంటూ ఒక్కో బ్యాగుకు ఐదు నుండి 10 కేజీల వరకు తరుగు చూపిస్తున్నారు. అంతేకాకుండా నేటికీ కొన్ని ఖాతాల్లో అందించిన ధాన్యానికి చెల్లింపులు జరగలేదని రైతులు వాపోతున్నారు. రెవెన్యూకి సంబంధించిన వ్యక్తులు పరిస్థితులను గమనించకుండానే గ్రామస్తులపై భారాన్ని మోపుతున్నారని విమర్శలు ఉన్నాయి. కేవలం అధికార పార్టీకి చెందిన వ్యక్తులు మౌఖిక ఆదేశాల మేరకే పని చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ పరిస్థితి అధ్వానంగా ఉన్నప్పటికీ వాటిపై నివేదికలు ఇచ్చే దాఖలాలు కనిపించడం లేదు. ఇలా అన్నింట వారి నిస్సహాయత వ్యక్తం అమవుతుందని చెప్పాలి. ఇదిలా ఉండగా గ్రామాల్లో నీటిని తరలించే మురుగు కాలువలు లేకపోవడం వాటిపై అధికారులు దృష్టి సారించ కపో వడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గ్రామాలపై దృష్టి సారించి పారిశుధ్య నిర్వహణ తాగు నీటి సౌకర్యాలు వంటే వాటిని కల్పించాలని కోరుతున్నారు.

## క్షయ వ్యాధి నివారణకు అందరూ సహకరించాలి

**- డిఎంహెచ్ఓ డా. బి. మీనాక్షి**

**- టి.బి.కంట్రోల్ అధికారి డా.ఎన్. అనూరాధ**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం :** జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు అందరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. మీనాక్షి పేర్కొన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవంపై జిల్లా టి.బి.కంట్రోల్ అధికారి డా.అనూరాధతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డా. బి.మీనాక్షి, టి.బి.కంట్రోల్ అధికారి డా.ఎన్.అనురాధ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకరమైన వ్యాధులలో క్షయ వ్యాధి ఒకటని అన్నారు. క్షయ వ్యాధి పట్ల సమాజాన్ని పూర్తిస్థాయిలో మరింత చైతన్యవంతం చేయుటకు ప్రభుత్వ సంస్థలతో పాటు పేరొందిన స్వచ్ఛంద సంస్థలు నడుం బిగించినట్లు వివరించారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని మైక్రో బ్యాక్టీరియ ట్యూబర్ క్లోసిస్ అనే సూక్ష్మజీవి ద్వారా ఇది సంక్రమిస్తుందని చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు, ఇతర లక్షణములు, ఆయాసం, బరువు తగ్గుట, కఫంలో రక్తం పడుట, ఛాతి నొప్పి, సాయంకాలం జ్వరం, రాత్రి నిద్రలో చెమట పట్టుట మొదలైనవి క్షయ రోగి లక్షణములు అని తెలిపారు. గతేడాదిలో 3260 కేసులు జిల్లాలో వచ్చాయని, వాటిని పూర్తిగా తగ్గించేందుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇందులో మొండి కేసులు 74 వరకు ఉన్నాయని, వారు ఇంటివద్దనే ఉండి ఆరు మాసాల చికిత్సను తీసుకోవడం ద్వారా పూర్తిగా నయంచేయవచ్చన్నారు. ఈ పత్రికా సమావేశంలో టి. బి. కంట్రోల్ అధికారిణి డా. అనురాధ, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లరి మూకల ఆగడాలను అదుపు చేయండి : తల్లిదండ్రుల ఆవేదన

**విశాలాంధ్ర-మారేడుమిల్లి :** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలంలో ఆగతాయుల ఆగడాలకు అడ్డు అదుపు లేకపోవడంతో విద్యార్థిని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారేడుమిల్లి లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలు ఉండడంతో ఆకతాయిలు ఆయా కళాశాల పరిసరాల్లో ద్విచక్ర వాహనాలతో సంచరిస్తూ కేరింతలు అల్లర్లతో విద్యార్థినులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు, మారేడుమిల్లి ఊరు శివారులలో ఉన్నటువంటి పరీక్షా కేంద్రానికి ఇంటర్ పరీక్షలు రాసేందుకు నడుచుకుంటూ వెళుతున్న విద్యార్థినులను ఆకతాయిలు ద్విచక్ర వాహనాలపై వెంబడించడం హంగామాలు చేయడం జరుగుతుంది. పోలీసులు ఇతర సంబంధిత అధికారులు స్పందించి తమ పిల్లలకు రక్షణ కల్పించాలని విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## 31న గీతం అంతర్జాతీయ విద్యార్థుల ఉత్సవం

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అభ్యసిస్తున్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన అంతర్జాతీయ విద్యార్థుల యువజనోత్సవాన్ని "సంయుక్త-23" పేరిట నిర్వహిస్తున్నట్లు అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ డాక్టర్ కె.వి.కిషన్ తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార పత్రాన్ని గురువారం తేది:23-03-2023న ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం, ప్రోవైస్ ఛాన్సలర్ (కేంపస్ లైఫ్) ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, అంతర్జాతీయ విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. స్టడీ ఇండియా కార్యక్రమం ద్వారా గీతంలో ప్రవేశాలు పొందిన విదేశీ విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ వేదికలపై రాణించడం పట్ల వైస్ ఛాన్సలర్ అభినందనలు తెలిపారు. సంయుక్త యువజనోత్సవం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించే అవకాశం లభిస్తుందన్నారు. కాగా ఈ నెల 31వ తేదీన జరిగే యువజనోత్సవంలో క్రీడా పోటీలతో పాటు సంగీత, నృత్య కార్యక్రమాలతోపాటు వివిధ దేశాల వంటకాలతో ఫుడ్‌ఫెస్టివల్ సహితం ఏర్పాటు చేసినట్లు గీతం అంతర్జాతీయ విద్యార్థుల అసోసియేషన్ తెలిపింది.

## కొత్తపల్లి ఎంపీటీసీకి మాతృవియోగం

**విశాలాంధ్ర-మందస :** మందస మండలం వైసీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఎంపిటిసి కర్రి వెంకటరావు మాతృమూర్తి బాలమ్మ గురువారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న మందస ఎంపిపి డొక్కరి దానయ్య గ్రామానికి వెళ్లి అంత్యక్రియుల్లో పాల్గొని కుటుంబానికి తీవ్ర సంతాపం తెలిపారు. ఆయనతో పాటు సర్పంచ్ మార్పు భవానీకృష్ణ, కొత్తపల్లి సర్పంచ్ సేనాపతి మురళీ, పితాతొళి సర్పంచ్ గణపతి, మకరజోల సర్పంచ్ ధర్మారావు, ఎంపిటిసి వాయిలపల్లి మాధవరావు, క్లస్టర్ ఇన్‌చార్జీ జగన్నాయకులు, తూలారి తవిటయ్యలు ఉన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**విశాలాంధ్ర-ఎచ్చెర్ల :** మండల కేంద్రంలోని గిరజా ముక్కంటేశ్వర ఆలయంలో ఉగాది సందర్భంగా బుధవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అర్చకులు సంతోష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నృత్యకారులు క్షీరజ్, అంకిత, అలేఖ్య, దిలీప్, కీర్తి, కావ్య, సుశ్మిత, శ్రావ్య, దీక్షిత, తల్లిదండ్రులు, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సార్సీపురంలో స్ఫూర్తి కార్యక్రమం

**విశాలాంధ్ర-కంచిలి :** మండలంలోని ఎస్సార్సీపురం గ్రామంలో గురువారం రాత్రి స్థానిక ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామాల్లో మహిళల చైతన్యంపై కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఎస్సై తెలిపారు. ముఖ్యంగా మహిళల రక్షణ కోసం ఉన్న చట్టాలు, వాటి పై అవగాహన కల్పించారు. గ్రామాల్లో కళారూపాల ద్వారా మహిళల చైతన్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బలరాం, స్థానిక యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో భార్య భర్తలకు స్వల్ప గాయాలు

**విశాలాంధ్ర-మెళియాపుట్టి :** మెళియాపుట్టి మండలంలో గల చందనగిరి గ్రామానికి చెందిన సవర సుశీల, సవర ఆదినారాయణల భార్యభర్తలు గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇద్దరుకూ స్వల్ప గాయాలయ్యా యని ఎస్ఐ రాజేష్ తెలిపారు. ఇంటి కోసం ఇటుకలు తయారు చేసి కాల్చటానికి పెట్రోలు పోయటంతో మంటలు ఉవ్వెత్తున ఎగిసి భార్యాభర్తల పైకి రావడంతో శరీరానికి అంటుకున్నాయి. దీంతో హుటాహుటిన టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించటంతో గాయాలతో బయటపడినట్లు వైద్యులు తెలుపుతున్నారు. దీన్నిపై ప్రాణాప్రాయం లేదని స్వల్ప గాయాలతో బయల్పడినట్లు తెలి పారు. ప్రాణాపాయం తప్పడంతో పెను ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్షయ వ్యాధి నిర్మూలనపై విద్యార్థుల ర్యాలీ

**విశాలాంధ్ర-మాకవరపాలెం :** క్షయ వ్యాధి నిర్మూలించాలంటూ మాకవరపాలెం విహెచ్‌సి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సీతారామలక్ష్మీ మాట్లాడుతూ క్షయవ్యాధిని ప్రాధమిక దశలోనే గుర్తించి మందులు వాడితే నిర్మూలించవచ్చునన్నారు. ఈ వ్యాధి రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందన్నారు. అనంతరం మాకవరపాలెం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అచ్యుత రామయ్య, ఎంపిహెచ్ఇఒ జాన్సన్, విహెచ్ఎన్ సరస్వతి, టిబి సూపర్‌వైజర్లు మూలయ్య, చక్రవర్తి, ఎల్‌టి, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విధానాలే దేశాభివృద్ధికి శరణ్యం

**విశాలాంధ్ర-టెక్కలి :** కాంగ్రెస్ పార్టీ విధానాలే దేశ అభివృద్ధికి శరణ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. టెక్కలి అది ఆంధ్ర వీధి పరిసర ప్రాంతాల్లో జరిగిన హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే దేశాన్ని అభివృద్ధి చేసిందని వ్యవసాయ, పారిశ్రామిక, ఉపాధి రంగాలలోనూ, పేదవారికి సంక్షేమం అమలు చేయడంలోనూ దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రగతి సాధించగా, గత రెండు దాపాలుగా అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశాన్ని తిరోగమనం లోకి నెట్టిందని వారు స్పష్టం చేశారు. ఆది ఆంధ్ర వీధి, కాలనీ పరిసర మారుమూల ప్రాంతాల గృహాల్లో ప్రజాలకు కాంగ్రెస్ కరపత్రాన్ని అందజేసి వారికి ఆ పార్టీ విది విధానాల్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పేడాడ పరమశ్వరరావు, నియోజకవర్గ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు కోత మధు సూదనరావు, కాంగ్రెస్ పార్టీనాయకులు పొట్నూరు ఆనందరావు, భాస్కరబాబు, లోపింటి భారతి, దాసరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. పరిసర ప్రాంతాల మహిళలు, ప్రజలు కాంగ్రెస్ జండాలు చేతపట్టి గడపగడపకి కాంగ్రెస్ కరపత్రాల్ని పంచి పెట్టారు.

## మీనామృతంతో మెరుగైన దిగుబడులు సాధ్యం

**విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్:** మండలం సింగుపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులు మీనామృతం తయారు చేసుకున్నారు. ప్రకృతి సాగులో కషాయాలు మరియు ద్రావణాలు తయారు చేసుకొని పంటలపై పిచికారి చేయడం వలన రైతులకు పంట పెట్టుబడి ఖర్చు చాలా తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఈ మీనామామృతం పంటపై పిచికారి చేయడం వలన పంటలో నాణ్యత ప్రమాణం పెరిగి పంటలో దిగుబడి అధికంగా ఉంటుంది. ఈ మీనామృతం పంటలకు ఒక మంచి గ్రోత్ ప్రమోటర్ గా ఉపయోగపడుతుంది. అందువలన రైతులందరూ కూడా ప్రకృతి సాగు పద్ధతుల్లో పంటలు పండించడం వలన రైతులకు పూర్తిగా పెట్టుబడులు తగ్గి దిగుబడులు పెరుగుతాయి అలాగే నేల సారవంతంగా మారుతుందని సిబ్బంది అయిన భాస్కరరావు మరియు కల్పన వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘ రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్యంపై శిక్షణ కార్యక్రమం

**విశాలాంధ్ర-కంచిలి :** మండల కేంద్రంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం వద్ద గురువారం పారిశుధ్యం పై అవగాహన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా శిక్షణ ఇచ్చి, పంచాయతీలకు ఆదాయ మార్గాన్ని మెరుగు పరచదానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ దేవదాసు రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని ఎంపిక చేసిన పంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఇచ్ఛాపురం మండలం లోని కేదార్పురం, కేసు పురం పంచాయతీలకు చెందిన సర్పంచులు, కంచిలి లోని పెద్దకొజ్జిరియా, జలంత్రకోట సర్పంచులు, సిబ్బంది హాజరైనట్లు తెలిపారు. పంచాయతీలకు ఆదాయం పెంచి స్థానికంగా అభివృద్ధికి చర్యలు చేపట్టడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు చెందిన ఎంపీడీవోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఏపిటిఏ'కే టిఎఫ్ఐ గుర్తింపు

**- ఒకే దేశం ఒకే తైక్వాండో అసోసియేషన్ టిఎఫ్ఐ నినాదం**
**- క్రీడా సంఘాల సమావేశంలో మంత్రి రోజా, శాప్ ఎండి సిద్దార్థరెడ్డికి వివరించిన ఏపిటిఏ రాష్ట్ర కార్యదర్శి తైక్వాండో శ్రీను**

**విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్:** రాష్ట్రంలో తైక్వాండో క్రీడకి సంబందించి ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ (ఏపిటిఏ)కే తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(టిఎఫ్ఐ) గుర్తింపు నిచ్చిందని రాష్ట్ర కార్యదర్శి తైక్వాండో శ్రీను రాష్ట్ర యువజన సర్వీసులు క్రీడల శాఖ మంత్రి ఆర్.కె.రోజా, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డిలకి వివరించారు. ఒకే దేశం ఒకే తైక్వాండో అసోసియేషన్ అన్న నినాదంతో టిఎఫ్ఐ పనిచేస్తుందని ఈ నేపధ్యంలోనే రాష్ట్రంలో ఏపిటిఏకే గుర్తింపు నిచ్చిందని తెలియజేశారు. విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో గురువారం రాష్ట్రంలోని క్రీడా సంఘాలతో రాష్ట్ర మంత్రి రోజా,స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపి చైర్మన్ సిద్దార్థరెడ్డిలు ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రెటరీ వాణీ మోహన్, శాప్ ఎండి హర్షవర్ధన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని క్రీడా సంఘాల రాష్ట్ర ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరై వారి అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో పాల్గోవాల్సిందిగా ఆహ్వానం అందడంతో ఏపిటిఏ రాష్ట్ర కార్యదర్శి తైక్వాండో శ్రీను పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధికి,క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వివిద అసోసియేషన్ల ప్రతినిధులు వారి అభిప్రాయాలను రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా,శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి ఇతర ఉన్నతాధికారులకి తెలియజేశారు.

## ఉపాధిహామీ పనులను వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలి

**మండల విప్ అప్పన్న**

**విశాలాంధ్ర-కోటబొమ్మాళి:** వేసవిలో వ్యవసాయ పనులు లేక వలసలు వెలుతున్న కూలీలకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పిస్తుందని దీనిని వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని మండల విప్, బొడ్డు అప్పన్న, చీపుర్లపాడు సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అన్నారు. మండలంలోగల ఊడికలపాడు గ్రామంలో ఉగాది సందర్భంగా ఉపాధిహామీ పనులను వీరు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ సిబ్బంది చెప్పిన విధంగా రోజుకు ఆరు గంటలు పనిచేసి రూ. 250లు కూలి వచ్చేవిధంగా పనిచేయాలన్నారు. ప్రతి వేతన దారులు తాము ఇతరల పనులకు కూలీకి వెళ్లేమనుకొని ఇక్కడ కూడా పని చేయాలని అలా చేసిన నాడే మీకు పూర్తి స్థాయిలో డబ్బులు వడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిల్డ్ అసిస్టెంట్ వెలమల ఢిల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు నేతింటి వెంకటరావు, నేతింటి చిన్నబాబు, మెండ రామ్మూర్తి, సీపాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా కోడిపందాలు, బెట్టింగులు

**వ్యసనాలకు బానిసలవుతున్న యువకులు**

**చోద్యం చూస్తున్న అధికారులు**

**విశాలాంధ్ర/ మారేడుమిల్లి :** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం పరిధిలోగల గ్రామాలలో విచ్చలవిడిగా కోడిపందాలు బెట్టింగులు జరుగుతున్నట్టు విశ్వసనీయ సమాచారము. వేసవికాలంలో జరిగే గ్రామదేవతల ఉత్సవాల వేదికగా లోతట్టు గ్రామాల్లో కోడి పందాలు గుండాట లు యదేచ్ఛగా జరగడంతో వాటికి ఆకర్షితులైన యువత వ్యసనాలకు అలవాటు పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. మద్యం మత్తు లో కొట్లాటలు చోటుచేసుకోవడం వలన ప్రమాదాలకు గురవుతున్నారు.కోడి పందాలు గుండాట లు నాటు సారా గంజాయి వంటి అసాంఘిక కార్యకలాపాలు పై అవగాహన కల్పిస్తూ నే ఆదాయ వనరులైన వీటిపై ఒకపక్క అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించటం పలు విమర్శలకు కేంద్ర బిందువుగా మారుతుంది. ఇటీవల మన్యం అంతటా గ్రామదేవతల ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలు నేపథ్యంలో దళారులు మధ్యవర్తిత్వం తో అధికారులకు ముడుపులు ముట్టుతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోవాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.